ఉత్సాహంగా పోలీసుల సైకిల్ ర్యాలీ

సైకిల్ ర్యాలీలో పాల్గొన్న సీపీ అభిషేక్ మొహంతి

రాంనగర్, అక్టోబర్ 25: పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కరీంనగర్ పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. సీపీ అభిషేక్ మొహంతి తోపాటు కమిషనరేట్‌లోని అన్ని విభాగాలకు చెందిన పోలీసు అధికారులతో పాటు నగర వాసులు పెద్దసంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, సమాజంలో శాంతిభద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ సైకిల్ ర్యాలీ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కాగా, పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్టాండ్ ఇన్ గేట్, ఇందిరా చౌక్, రాంనగర్ పాత లేబర్ అడ్డా మీదుగా, శివ థియేటర్ జంక్షన్, కెమిస్ట్రీ భవన్ మీదుగా, కోర్టు చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, టవర్ సర్కిల్, శాస్త్రి రోడ్, త్రీ టౌన్ మీదుగా కమాన్ చౌరస్తా, వన్ టౌన్ పోలీసు స్టేషన్ నుంచి తిరిగి బస్టాండ్ మీదుగా పోలీసు హెడ్ క్వార్టర్స్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏ ఆర్) అనోక్ జయ్ కుమార్‌తో పాటు ఏసీపీలు విజయ్ కుమార్, మాధవి, నరేందర్, వెంకటరమణ, కమిషనరేట్‌లోని ఇన్‌స్పెక్టర్లు కోటేశ్వర్, విజయకుమార్, జాన్ రెడ్డి, స్వామి, ప్రకాశ్‌గౌడ్, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, కుమార స్వామి, జానీమియా, శ్రీధర్ రెడ్డి, సురేశ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ క్రైం ఛేదనలో రాష్ట్రంలో మూడోస్థానం

రాంనగర్, అక్టోబర్ 25: సైబర్ క్రైం కేసులు ఛేదించి బాధితులకు సొమ్ము ఇప్పించడంలో రాష్ట్రంలో కరీంనగర్ కమిషనరేట్ మూడో స్థానంలో నిలిచింది. శుక్రవారం కమిషనరేట్ కేంద్రంలో నేర సమీక్షా సమావేశంలో సిబ్బంది పనితీరును సీపీ అభిషేక్ మొహంతి అభినందించారు.

వీసీకి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్

కార్పొరేషన్, అక్టోబర్ 25: శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన ఉమేశ్ కుమార్‌ను శుక్రవారం మాజీ మేయర్ రవీందర్ సింగ్, మాజీ కార్పొరేటర్ సాదవేణి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, చైతన్య ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యునివర్సిటీలో మరిన్ని డిపార్‌మెంట్లు వచ్చేలా ప్రయత్నం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నైతం మహేశ్, అరుణ్, బండ అనిల్ పాల్గొన్నారు.

వాగేశ్వరి విద్యార్థులకు ఉద్యోగాలు

తిమ్మాపూర్, అక్టోబర్ 25: రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి కళాశాలలో ఎంబీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులు మనస్విని, మౌనిక, వానియా ఎరమ్, జుబైరా మహ్మద్ అమెరికాకు చెందిన సీడీఆర్ ట్రాకర్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొని ఉద్యోగాలు సాధించారు. విద్యార్థులను విద్యా సంస్థల సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ డీ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సతీశ్‌రెడ్డి, హెచ్‌వోడీ హరిప్రసాద్, అధ్యాపకులు అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED PLOTS

★**Plots Required:** WANTED PLOTS & ACRE'S OF LANDS: SHAMEERPET, VIDHARBA ALIYABAD, INDUS PARK, CELEBRITY HOMES MY SPACE, GAYATRI LAYOUT THUMKUNTA, ORIJITHA LAYOUT, SILENT WORLD, S.N.R. LAYOUT, THIMMAIAPALLY, BOLLARAM AND NEAR BY CONTACT: 9949922669

NTK-335008

WANTED

★**హైదరాబాద్ & తెలంగాణ** జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008289703.

KNR-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

గంగుల లక్ష్మీనర్సమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ ఎల్.రమణ

గంగులను పరామర్శించిన ప్రముఖులు


లక్ష్మీనర్సమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

కార్పొరేషన్, అక్టోబర్ 25: మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ ఎల్.రమణ శుక్రవారం నివాళులర్పించారు. నగరంలోని గంగుల నివాసానికి వేర్వేరుగా చేరుకున్న వారు.. మొదట లక్ష్మీనర్సమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే కమలాకర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, కోరుకంటి చందర్, దాసరి మనోహర్‌రెడ్డి, భాస్కర్ రావు, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, కొత్తపల్లి మున్సిపల్ వైర్మన్ రుద్రరాజు, గ్రంథాలయ సంస్థ మాజీ వైర్మన్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. అలాగే, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు జాన్సన్ భూక్యా నాయక్, బీజేపీ నాయకుడు పొల్సాని సుగుణాకర్ రావు.. లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే కమలాకర్‌కు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి
- వెంకట్రావుపల్లిలో 'శుక్రవారం సభ'కు హాజరు

హుజూరాబాద్ రూరల్: వెంకట్రావుపల్లిలో చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న కలెక్టర్

హుజూరాబాద్ రూరల్, అక్టోబర్ 25: మహిళలు మొదట తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో శుక్రవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. అంగన్ వాడీ కేంద్రాల్లో నిర్వహించే శుక్రవారం సభకు మహిళలు తప్పనిసరిగా రావాలన్నారు. తద్వారా పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులను కేంద్రాలకు విధిగా పంపించాలని తల్లులకు సూచించారు. భ్రూణ హత్యలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉండి విద్యావంతురాలైతే కుటుంబం బాగుంటుందని, కుటుంబం బాగుంటేనే ఊరు.. తద్వారా సమాజం బాగుపడుతుందని పేర్కొన్నారు. అంతకుముందు కలెక్టర్ చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రమేశ్‌బాబు, డీఎంహెచ్‌వో సుజాత, జిల్లా సంక్షే మ అధికారి సరస్వతి, తహసీల్దార్ కనకయ్య, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసనలు

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 25: మండలంలోని లలితాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభకు ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్‌తో పాటు సీడీపీవో శ్రీమతి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నారులకు ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నప్రాసన చేశారు.

కలెక్టరేట్, అక్టోబర్ 25: నగరంలోని సీతారాంపూర్‌లో నిర్వహించిన శుక్రవారం సభలో ఐసీడీఎస్ అర్బన్ సీడీపీవో సహిత పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు పోషక లోపాలు అధిగమించేందుకు ప్రభుత్వం అందజేస్తున్న పోషకాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లోనే భుజించాలని సూచించారు. అంతకుముందు ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ, అంగన్‌వాడీ టీచర్లు సులోచన, శైలజ, పాఠశాలల హెచ్ ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో దొంగల బీభత్సం

- ఒకేరోజు మూడిళ్లలో చోరీ

రాంనగర్, అక్టోబర్ 25: నగరంలో తాళం వేసిన ఇండ్లే లక్ష్యంగా దొంగలు తెగబడ్డారు. ఒకేరోజు మూడు ఇండ్లల్లో చోరీకి పాల్పడి సుమారు రూ.5 లక్షల విలువైన సొత్తు అపరించుకుపోయారు. పూర్తి వివరాలిలా ఉన్నాయి. రాంనగర్‌లోని ప్రగతి నగర్ ప్రాంతంలో రఘునందన్ రావు అనే వ్యక్తి ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి అమెరికా వెళ్లారు. శుక్రవారం ఉదయం తలుపులు తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు చోరీ జరిగిందని గుర్తించి, ఆధారాల కోసం ప్రయత్నించారు. సుమారు రెండు తులాల బంగారు ఆభరణాలు, పది తులాల వెండి ఆభరణాలు, రూ.పదివేల నగదు, రూ.35వేల విలువ చేసే గడియారాలు, రూ.20వేల విలువవేసే కళ్లద్దాలు చోరీకి గురైనట్లు బాధితుడు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అదే ప్రాంతంలోని రోడ్ నంబర్ 8లోని కూర కిషన్ అనే వ్యక్తి ఇంట్లో చోరీకి పాల్పడి రూ.50 వేల నగదు, రూ.20వేల విలువ చేసే స్టాంప్ పేపర్లు అపహరించారు. వన్ టౌన్ పరిధిలోని వినాయక నగర్‌కు చెందిన కాటి రమేశ్ ఇంట్లో కూడా 4.30 తులాల బంగారం, 10 తులాల వెండి ఆభరణాలు అపహరించుకుపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దొంగల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మరోసారి ఎల్ ఎండీ గేట్ల ఎత్తివేత

తిమ్మాపూర్, అక్టోబర్ 25: లోయర్ మానేర్ డ్యాం గేట్ల స్వల్ప విరామంతో మరోసారి ఎత్తారు. పై నుంచి ఇన్‌ఫ్లో పెరుగడంతో శుక్రవారం సాయంత్రం 6గంటలకు అధికారులు రెండు గేట్లు ఎత్తి 3వేల క్యూసెక్కులను వదిలారు. కాకతీయ కెనాల్ నుంచి వెయ్యి క్యూసెక్కులను వదులుతున్నారు. 24టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్‌లో ప్రస్తుతం పూర్తినీటి మట్టం ఉంది. అలాగే, మిడ్‌మానేరు నుంచి 3200క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. గేట్లు తెరిచిన నేపథ్యంలో వాగు పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్ఎండీ ఈఈ నాగభూషణ్‌రావు సూచించారు.

ఆలయాల నిర్మాణానికి ముస్లిం విరాళం

రామడుగు, అక్టోబర్ 25 : గోపాల్ రావుపేటలో గ్రామ దేవతల ఆలయాలు శిథిలావస్థకు చేరుకోగా, గ్రామస్తులు పునర్నిర్మాణం చేపట్టారు. దీనిలో భాగంగా గ్రామంలో చికెన్ సెంటర్ నడుపుతున్నఎండీ ముతహర్ పాషా ఆలయ కమిటీ సభ్యులకు రూ.11,111 విరాళం అందించి మతసామరస్యం చాటగా, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 25: మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని అన్నారం గ్రామ చెరువులో శుక్రవారం ఎమ్మెల్యే మత్స్యశాఖ ఏడీ విద్యాభారతితో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, డైరెక్టర్లు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టంతో ఆడండి.. పతకాలు సాధించండి

తిమ్మాపూర్, అక్టోబర్25: క్రీడలను ఇష్టంతో ఆడి.. ఎక్కడ స్పోర్ట్స్ జరిగినా పతకాలు సాధించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో జరుగుతున్న ఉమ్మడి జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ట్రోఫీలు అందజేశారు. అంతకుముందు విద్యార్థులు క్రీడావందనం సమర్పించారు. కార్యక్రమంలో ఆర్సీవో అంజలి, ప్రిన్సిపాల్ సరిత, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు

కొత్తపల్లి, అక్టోబర్ 25 : ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు అల్ఫోర్స్ విద్యా సంస్థలకు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని పోలీస్ ట్రైనింగ్ అకాడమీలో నిర్వహించిన జోనల్‌స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొన్న పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని కె.వందన, 9 వ తరగతికి చెందిన కె. మణికేశ్వర్, జి.హర్షిణి, జి హర్షిత అండర్-17 బాలబాలికల విభాగంలో అసమాన ప్రతిభ చూపి పతకాలు సాధించడంతో పాటు రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత డా. వీ నరేందర్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

29న ఉమ్మడి జిల్లా బాలికల హ్యాండ్‌బాల్ జట్టు ఎంపికలు

కొత్తపల్లి, అక్టోబర్ 25: ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29న సబ్ జూనియర్స్ బాలికల జట్టు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ పేర్కొన్నారు. కొత్తపల్లిలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో జరిగే పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను నవంబర్ 2 నుంచి 4 వరకు ఆసిఫాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని వెంట తీసుకురావాలన్నారు. ఇతర వివరాలకు 9441925807 సెల్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

15 లోపు చేప పిల్లల పంపిణీ పూర్తి

చిగురుమామిడి, అక్టోబర్ 25 : చేప పిల్లల పంపిణీని నవంబర్ 15లోపు పూర్తి చేస్తామని జిల్లా మత్స్యశాఖ అధికారి (డీఎఫ్‌వో) విజయ భారతి, ఏఐఎఫ్ అధికారి మంజుల శుక్రవారం తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 1,023 చెరువులకు గానూ 225 చెరువుల్లో చేప పిల్లల పంపిణీ పూర్తయిందని వెల్లడించారు. అలాగే, ఈ ఏడాది 2.20 కోట్ల టార్గెట్ కాగా, 1.10 కోట్ల చేప పిల్లల పంపిణీని నవంబర్ 15లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ పథకాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని, పంపిణీ చేసిన చేప పిల్లల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఒక ప్రకటనలో సూచించారు.

పారమిత విద్యార్థిని ప్రతిభ

కార్పొరేషన్, అక్టోబర్ 25: రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ పోటీలకు నగరానికి చెందిన పారమిత పాఠశాల పదో తరగతి విద్యార్థిని భువన కృతి అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ తెలిపారు. ఈ నెల 29న రాష్ట్రీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ పోటీల్లో ఆమె పాల్గొననున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పారమిత పాఠశాల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావుతో పాటు డైరెక్టర్లు, ప్రసూన, రాకేశ్, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, టీవీస్వీ రమణ, హెచ్ఎంలు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్త శ్రీనాథ్, గైడ్ టీచర్స్ బాలస్వాతి, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, అక్టోబర్ 25: నగరంలో విద్యుత్ శాఖకు సంబంధించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నందున శనివారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-1 ఏడీఈ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు వరలక్ష్మి నగర్, మెహర్ నగర్, బ్యాంక్ కాలనీ, డీమార్ట్ ఏరియా, రెడ్డి ఫంక్షన్ హాల్ ప్రాంతం, సీతారాంపూర్ బ్యాంక్ ఏరియా, వావిలాలపల్లె ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

'అద్విత'లో హ్యాండ్స్ ఆన్ బేకింగ్ వర్క్‌షాప్

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 25 : అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం బేక్ ఏ కేక్ వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో గెస్ట్ చెఫ్ పరీనాన్కాని కేక్‌ను తయారు చేసే విదానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన 3, 4వ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తయారు విధానాన్ని పరిశీలించారు. వర్క్‌షాప్‌కు సన్నాహకంగా విద్యార్థులు మరలా ఉపయోగించే కాగితాలతో చెఫ్ టోపీలను తయారు చేశారు. పాఠశాల డైరెక్టర్ సౌగాని అనుదీప్ మాట్లాడుతూ, ఇలాంటి వర్క్‌షాపులతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధురి శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తూనికలు కొలతల శాఖ అధికారుల దాడులు

గన్నేరువరం, అక్టోబర్ 25: గునుకుల కొండాపూర్‌లో ఓ రైతు వద్ద వరి ధాన్యం కొనుగోలులో కమిషన్ ఏజెంటు తూకంలో మోసానికి పాల్పడుతుండగా, తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారులు పట్టుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన ఓ కమిషన్ ఏజెంట్ ఒక రైతు వద్ద తూకంలో మోసం చేస్తూ ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు గురువారం సమాచారం రావడంతో తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారి రూపేష్ తన సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకున్నారు. ఘటనా ప్రదేశంలో 20 కిలోల బాటును పరిశీలించగా, దాని కింది భాగంలో కిలోన్నర ఉండే ఇనుప వస్తువును అమర్చినట్లు గుర్తించామని తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారి తెలిపారు. ఆ బాటును స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేశామని, అలాగే, 20 వేల జరిమానా సైతం విధించామని వెల్లడించారు. ఇలాంటి మోసాలపై వెంటనే సమాచారం ఇస్తే తగిన చర్యలు తీసుకుంటామని అధికారి తెలిపారు.

ఆరు నెలల్లో డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణం పూర్తి చేస్తాం

గ్రంథాలయ భవనానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలిస్తున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, అక్టోబర్ 25: నగరంలో విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, సిటిజన్స్ పాఠకుల కోసం చేపట్టిన డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో బ్లాకుల వారీగా ఫర్నిచర్, కంప్యూటర్స్ ల్యాబ్, లిఫ్ట్ వంటి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయంలో స్మార్ట్‌సిటీ నిధులు రూ.7 కోట్లతో జీ ప్లస్ 3 అంతస్తుతో నూతనంగా చేపట్టిన డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నగరపాలక సంస్థకు నిధులు విడుదల చేస్తే పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నీ వచ్చే 3 మాసాల్లో పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సీఎం అస్యూరెన్స్ నిధులతో చేపట్టిన పనుల్లో దాదాపు 60 చోట్ల కాంట్రాక్టర్లు అసంపూర్తిగా పనులు చేసి మధ్యలో వదిలేశారని తెలిపారు. సీఎం అస్యూరెన్స్ నిధులను కూడా విడుదల చేస్తే పనులన్నింటినీ పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వాల రమణారావు, బీఆర్ఎస్ నాయకుడు సుధగోని కృష్ణగౌడ్, ఈఈ సుబ్రహ్మణ్యం, ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్స్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

1న బీసీ కమిషన్ పర్యటన

కలెక్టరేట్, అక్టోబర్ 25 : నవంబర్ 1న జిల్లాలో ప్రత్యేక బీసీ కమిషన్ పర్యటించనున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. స్థానిక సంస్థల్లో వెనుకబాటుతనం స్వభావం, దాని ప్రభావంపై అనుభవపూర్వక విచారణ నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ఈ కమిషన్ సభ్యులు నవంబర్1 ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కలెక్టరేట్‌లో రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. వీటిని అందజేసేవారు వెరిఫికేషన్ అఫిడవిట్‌తో తాము నివేదించనున్న సమాచారాన్ని ఆరు సెట్ల జిరాక్స్ ప్రతులు తెలుగు లేదా ఆంగ్ల మాధ్యమంలో కమిషన్ సభ్యులకు సమర్పించాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు.

యూసీలు అందించాలి

కలెక్టరేట్, అక్టోబర్ 25 : జిల్లాలోని గిరిజన విద్యార్థుల ఉపకార వేతనాలకు సంబంధించి యుటిలైజేషన్ సర్టిఫికెట్లు వెంటనే అందించాలని జిల్లా గిరిజనాభివృద్ధి శాఖాధికారి డి.జనార్దన్ తెలిపారు. 2017-18 నుంచి 2021-22 వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు కూడా పరిశీలించి హార్డ్ కాపీలు, డీటీడబ్ల్యూవో కార్యాలయంలో అందజేయాలని సూచించారు. లేనిపక్షంలో రిలీజ్ ఆర్డర్ నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. అలాగే, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఉపకారవేతనం మంజూరు కాదని స్పష్టం చేశారు. ఉపకారవేతనాలు నిలిచిపోతే ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లేబాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎలాంటి సందేహాలున్నా కార్యాలయ పనివేళల్లో 9502664044 నంబర్‌లో సంప్రదించాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

రామడుగు, అక్టోబర్ 25 : రామడుగు మండల బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావును సిరిసిల్లలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ దొడ్డ లచ్చిరెడ్డి, పురుమాని శ్రీనివాస్ రెడ్డి, ఎడవెల్లి సతీశ్ రెడ్డి, తుమ్మలపల్లి రమేశ్, దుద్యాల రాజిరెడ్డి, అనిల్ కపూర్, జగన్మోహన్ రెడ్డి, అనిల్ రావు, శనిగరపు అర్జున్, శనిగరపు భూమయ్య, తిప్పారపు శ్రీనివాస్, కుమ్మరి రమేశ్ తదితరులు ఉన్నారు.

'న్యూమిలీనియం'లో ఎస్సెల్సీ కార్యక్రమం

జమ్మికుంట, అక్టోబర్25 : పట్టణంలోని న్యూమిలీనియం పాఠశాలలో ప్రిన్సిపాల్ వరుణ్‌రెడ్డి ఆధ్వర్య